

నేటి నుంచి ఒంటిపూట బడులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు సోమవారం నుండి ఒంటి పూట బడులు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఒంటి పూట మాత్రమే జిల్లాలోని అన్ని విద్యాలయాలు విద్యాబోధన చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఒంటి పూట బడుల నేపథ్యంలో మధ్యాహ్నం పాఠశాలకు హాజరైన విద్యార్థులు మిడ్డేమీల్ అందించాలని మెనూ ప్రకారం ఈ కార్యక్రమం సక్రమంగా జరిగేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చూసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.



ఇంటికే... రేషన్.. రానట్లేనా..!

ఎండియు ఆపరేటర్ల సమ్మెబాట / ఈనెల ఇళ్ల వద్దకు అనుమానమే

ప్రజాశక్తి - తిరుపతి టౌన్/ శ్రీకాళహస్తి

రాష్ట్ర ప్రభుత్వం కార్డుదారులకు ఏప్రిల్ నెల నుంచి ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తామని ప్రకటించింది. దీంతో బియ్యం అందించే మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ (ఎండియు) వాహనాల కోసం శని, ఆదివారాల్లో లబ్ధిదారులు ఎదురు చూశారు. అయితే రెండు నెలలుగా ఎండియులకు వేతనాలు ఇవ్వకపోవడం, ఇంధన ఛార్జీలు చెల్లించకపోవడంతో ఎండియు ఆపరేటర్లు సమ్మెబాట పట్టారని తెలుసుకుని నిరాశతో వెనుదిరిగారు.

ఇళ్లవద్దకే ఎండియూ ఆపరేటర్లు రేషన్ అందిస్తున్నారు. వివిధ కార్పొరేషన్ ద్వారా బ్యాంకు రుణం తీసుకుని వాయిదాల పద్ధతిలో చెల్లించేలా ఆపరేటర్లకు వాటిని అందించారు. ఇందుకుగాను ప్రభుత్వం ప్రతినెలా 21వేలు అందిస్తోంది. బ్యాంకు వాయిదాతో పాటు, ఇంధనం, హమాలీకి అందులోనే చెల్లించాల్సి ఉంది. మిగిలిన నగదుతో నిర్వాహకుడు జీవనోపాధి పొందాలి. వేతనాలు బ్యాంకు ఖాతాల్లో పడుతున్నా, ఆపరేటర్ల చేతికి సక్రమంగా అందకపోవడంతో వారంతా సమ్మెబాట పట్టారు.

తిరుపతి జిల్లాలో మొత్తం 200 ఎండియు వాహనాలు ఉన్నాయి. ప్రతినెలా ఆపరేటర్‌తో పాటు బియ్యం తూకం వేసే సహాయకుడు ఉపాధి పొందుతున్నారు. ప్రతినెలా 1-17వ తేదీ లోపు దాదాపు 2,700 చౌక దుకాణాల నుంచి దాదాపు పది లక్షల కుటుంబాలకు ఇళ్ల వద్దకే బియ్యం, కందిపప్పు, పంచదార అందిస్తున్నారు. ప్రభుత్వం 21వేల వేతనం ఇస్తుండగా, ఇంధనానికి మూడువేలు, ఇఎంఐ మూడువేలు, హమాలీకి ఐదువేలు ఇస్తారు. వాహనానికి బీమా ఏటా చెల్లిస్తామని ప్రభుత్వం జీవో జారీ చేసింది. అలా ఏడాదికి రూ.11వేలు చెల్లించాల్సి ఉండగా వాహనాలు అందించినప్పటి నుంచి ప్రభుత్వం బీమా సొమ్ము చెల్లించలేదు. బ్యాంకులు ఆపరేటర్ల నుంచి మినహాయిస్తుండడంతో తమకు నెలకు ఐదువేలు కూడా మిగలడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వర్లు పనిచేయకపోయినా, పండగ రోజులు ఇతర ఆటంకాలు ఎదురైతే మరో రెండు రోజుల పాటు అదనంగా పంపిణీ చేయాల్సి వస్తుంది. గోదాముల నుంచి బియ్యం తరుగు వస్తుంది. ఈ నష్టాన్ని వీరే భరించాల్సి ఉంటుంది. ఒక్కో ఎండియు వాహనం 1500 నుంచి రెండువేల కార్డుదారులకు నిత్యావసరాలు అందించాల్సి ఉంటుంది. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు సరుకులను వీరే అందిస్తారు. ఈ విషయమై జిల్లా సివిల్ సప్లై అధికారులను వివరణ కోరగా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లామని, సోమవారం లోపు సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు.

వ్యక్తిగత ఖాతాల నుంచి 'ఈఎంఐ'లు కట్

ఇంటి వద్దకే రేషన్ పంపిణీ విధానంలో కీలక పాత్ర పోషిస్తున్న మొబైల్ డిస్పెన్సింగ్ ఆపరేటర్ల పట్ల సర్కారు వ్యవహరిస్తున్న తీరు నానాటికీ తీసికట్టుగా మారుతోంది. చాలీ చాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న ఎండీయూ ఆపరేటర్ల వ్యక్తిగత ఖాతాల నుంచి వాహన ఈఎంఐ లను బ్యాంకు వసూలు చేస్తోంది. సాధారణంగా ఈఎంఐలో రాష్ట్ర వాటా 90 శాతం కాగా ఎండీయూ ఆపరేటర్ వాటా కేవలం 10 శాతం మాత్రమే. అయితే ప్రభుత్వం వాహనాలకు గత రెండు నెలలుగా ఈఎంఐ లు చెల్లించకపోవడంతో ఆ మొత్తాన్ని ఎండీయూ ఆపరేటర్ల వ్యక్తిగత ఖాతాల నుంచే బ్యాంకు జమ చేసుకుంటుడటం గమనార్హం. ఈ లెక్కన జనవరి, ఫిబ్రవరి నెలకు ఎండీయూ ఆపరేటర్ల వ్యక్తిగత ఖాతాలనుంచి బ్యాంకులు సుమారు రూ.21 కోట్లను ముక్కుపిండి వసూలు చేసుకుంది. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 366 మంది ఎండీయూ ఆపరేటర్లు విధులు నిర్వర్తిస్తుండగా వారి ఖాతాల నుంచి దాదాపు రూ.90 లక్షలు కోత పడ్డాయి.



సిద్ధం చేసిన డెస్కులు

టెన్త్ విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్'

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్, యంత్రాంగం

పదో తరగతి పరీక్షల ఏర్పాట్లను విద్యాశాఖ పూర్తి చేసింది. సోమవారం నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. గత ఏడాది జిల్లాలో చోటు చేసుకున్న సంఘటనల దృష్ట్యా ఈ ఏడాది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు, జిల్లా పరిశీలకునిగా మువ్వా రామలింగంను నియమించింది. జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్రరావు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి విద్యాశాఖ ఆదేశాల మేరకు ఎలాంటి పొరబాట్లు చోటు చేసుకోకుండా పదో తరగతి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఎనిమిది ప్రశ్నా ప్రతాలు కుదించి ఆరు ప్రశ్నా ప్రతాలకు సమాధానాలు రాయాల్సి ఉంటుంది. ఫిజికల్, బయాలజికల్ సైన్సు పరీక్ష ఒకే రోజు నిర్వహిస్తున్నారు. పదో తరగతి పరీక్షలకు 115 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం ఉన్న సెంటర్లను ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్ష సమయానికి అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకొని హాల్‌టికెట్ నెంబర్‌ను సరిచూసుకోవడంతో పాటు, ఓఎంఆర్ షీట్‌ను పరిశీలించుకోవాలని సూచిస్తున్నారు. హాల్ టికెట్ చూపిన విద్యార్థులకు ఎపిఎస్ ఆర్‌టిసి బస్సులో ఉచితంగా రవాణా ఉంటుందని తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 9.30 గంటలకు ఉంటుందని, ఒక్క క్షణం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరన్నారు. ప్రత్యేక కారణాలతో ఆలస్యమైతే వాటి కారణాలను చూపుతూ చీఫ్ సూపరింటెండెంట్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

సమస్యాత్మక కేంద్రాల్లో సీసీ కెమెరాలు

జీడి నెల్లూరు మండలంలో ప్రశ్నపత్రం లీకేజి ఘటన గతేడాది చోటు చేసుకుంది. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది అలాంటి పొరపాటు చోటు చేసుకుండా విద్యాశాఖ గట్టి చర్యలు తీసుకుంటోంది. అప్పట్లో ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం విదితమే. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జీడి నెల్లూరు మండలంతో పాటు జిల్లాలోని సమస్యాత్మక పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ప్రైవేటు విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ విధుల్లో పూర్తిగా అంటే గేటు వద్ద ఉండే వాచ్‌మెన్‌తో సహా ప్రభుత్వ సిబ్బందిని మాత్రమే నియమిస్తున్నారు.

115 కేంద్రాల్లో 21,996 మంది

నో సెల్‌ఫోన్ జోన్

పరీక్షా కేంద్రాలవద్ద నోసెల్‌ఫోన్ జోన్ అంటే జిల్లా పరిశీలకుడితో సహా పరీక్షల నిర్వహణ సిబ్బంది ఎలాంటి మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రంలోకి తీసుకుపోరాదు. అన్ని పరీక్షల కేంద్రాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లు మూసివేస్తున్నారు. ఏమైనా సమస్యలు ఎదురైతే టోల్‌ఫ్రీ నెంబర్ 8106232224 కు పిర్యాదు చేయాల్సి ఉంటుంది. పరీక్షల నిర్వహణకు 1490 మంది సిబ్బందిని నియమించారు.

వి.కోటలో ఆరు సెంటర్లలో 1226 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. బంగారుపాల్యంలో నాలుగు సెంటర్లలో 838 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని ఎంఇఒ నాగేశ్వరరావు తెలిపారు. పాలసముద్రంలో ఐదు పరీక్షా కేంద్రాల్లో 187 మంది పరీక్ష రాస్తారని ఎంఇఒ రాజేంద్రప్రసాద్ తెలిపారు. బైరెడ్డిపల్లిలో పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బందోబస్తు ఉంటుందని ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు. సోమలలో 341 మంది పరీక్ష రాయనున్నట్లు ఎంఇఒ తెలిపారు.

'అన్నమయ్య కళాక్షేత్రం'... కళాకారుల సొంతిల్లు..!



ప్రజాశక్తి - తిరుపతి

శ్రీవారి దర్శనార్థం తిరుమల, తిరుపతిలో పర్యటిస్తున్న జానపద వత్తి కళాకారులు తమ సొంత ఇల్లులా 'అన్నమయ్య కళాక్షేత్రాన్ని' వాడుకోవాలని ఆ సంస్థ పీఠాధిపతి విజయ శంకర్ స్వామి కళాకారులకు పిలుపునిచ్చారు. తిరుపతి అర్బన్ మంగళం బి టి ఆర్ కాలనీలోని అన్నమయ్య కళాక్షేత్రంలో ఆదివారం ఉదయం 'మన ఇల్లు' కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు. జానపద వత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్రావు అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమంలో తొలుతగా... కళాకారులు తీసుకువచ్చిన వంట సామాగ్రితో వంట వండి, అన్న ప్రసాదాన్ని వెంకటేశ్వర స్వామికి నైవేద్యం పెట్టి, పెద్దఎత్తున అన్న ప్రసాద వితరణ చేశారు. దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన విజయ శంకర్ స్వామి మాట్లాడుతూ ఇన్నాళ్లు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న అన్నమయ్య కళాక్షేత్రం నేటి నుంచి కళాకారుల అందరి ఇల్లు గా విరాజిల్లుతుందన్నారు. వసతితో పాటు ఉచిత అన్న ప్రసాదాలను నిత్యం అందుబాటులో ఉంచి, కళాకారులందరికి ఉపయోగదాయకంగా ఈ కళాక్షేత్రం మారడం శుభ పరిణామమని ఉద్ఘాటించారు. జానపద వత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు మురళి మాట్లాడుతూ...జానపద కళలకు పదును పెట్టే కేంద్రంగా అన్నమయ్య కళాక్షేత్రం మారుతోందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయాల్లో జరిగే ఉత్సవాలలో ప్రదర్శనలు చేసేటటువంటి భజన బందాల కళాకారులు సేదతీరి, వారి నైపుణ్యతను మరింత పెంచుకునే విధంగా ఇక్కడ శిక్షణ తీసుకునే అవకాశం కల్పించనునట్లు చెప్పారు. జై భారత్ సంస్థ జాతీయ కార్యదర్శి లోకనాథం మాట్లాడుతూ...మన సంస్కతి, సాంప్రదాయాలకు ఆనవాలైనటువంటి జానపద కళలను భావితరాలకు అందించేందుకు చేస్తున్న కషిని అభినందించారు. కళాకారులు చేసేటటువంటి కార్యక్రమాల్లో తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారుల సంఘం నాయకులు సీఎం దేవానంద్, ఎస్ కే వలీ, కోటేశ్వరరావు, మావిళ్ళ వెంకటా చలపతి, వెంకయ్య, రమణమ్మ, నాగరాజు, వెంకటరమణ, నారాయణ, శంకరయ్య స్వామి. కేవిస్ రామచంద్రన్, దిలీప్ కుమార్. సునీతమ్మ, సుబ్బలక్ష్మమ్మ తో పాటు కళాకారులు పాల్గొన్నారు.

సినీఫక్కీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ హత్య

తమ్ముని అక్రమ సంబంధమే కారణమా..?



నాగరాజు (ఫైల్)

ప్రజావక్తి - తిరుపతి బ్యూరో

సినీఫక్కీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నాగరాజు (36)ను సజీవదహనం చేశారు. తమ్ముడు అక్రమ సంబంధం పెట్టుకన్నాడని, తమ్ముడు చేసిన తప్పుకు అన్నను బలి చేశారు. కుటుంబసభ్యుల వివరాల మేరకు... సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నాగరాజుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లి నివాసి. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. తమ్ముడు పురుషోత్తంకు అదే గ్రామానికి చెందిన మరో మహిళతో వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై రెండు కుటుంబాల మధ్య కొద్దిరోజులుగా పంచాయితీ నడుస్తోంది. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచి చాణిక్య తమ్ముడు రుక్మింజయకుమార్ గోపి అనే మరో సాఫ్ట్‌వేర్ ద్వారా మాట్లాడాలని నాగరాజును పిలిపించాడు. చంద్రగిరిలో ఫుల్‌గా మద్యం సేవించారు. రాజీకి పోవాలని అనుకున్నారు. డ్యూటీ నిమిత్తం గోపి బెంగుళూరుకు వెళ్లిపోయాడు. అయితే ఆదివారం తెల్లవారుజామున తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం గంగుడుపల్లి వద్ద నాగరాజు కారులో సజీవ దహనమై కనిపించాడు. హత్య చేసి కారులో సజీవ దహనం చేశారా? లేక కారులోనే తగలబెట్టారా? అన్నది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. సర్పంచి చాణిక్య, అతని తమ్ముడు రుక్మిజయకుమార్ పరారీలో ఉన్నారు. పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. చంద్రగిరి సిఐ ఓబులేష్‌ను వివరణ కోరగా ఘటనా స్థలాన్ని పరిశీలించామని, క్లూస్‌టీం ద్వారా విచారణ చేపడుతున్నామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని మీడియాకు తెలిపారు.

ప్రపంచ సాహితీ

బ్రహ్మోత్సవాలకు బాలుకి ఆహ్వానం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీశ్రీ కళావేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 9, 10 తేదీల్లో తిరుపతి మహతి కళాక్షేత్రంలో ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. మొత్తం 48 గంటలు నిర్విరామంగా జరిగే ఆ సాహితీ సదస్సుకు తనకు ఆహ్వానం పంపారని ఉపాధ్యాయులు, కవి కయ్యూరు బాలసుబ్రమణ్యం తెలిపారు. తన మిమిక్రీ ప్రదర్శనతో వరల్డ్ రికార్డ్స్ లో తన పేరు నమోదు కానుందనీ పేర్కొన్నారు.

ఆ ఐదు గ్రామాలూ కార్పొరేషన్‌లోకి..!

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

శెట్టిపల్లి పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాలను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అధికారికంగా ప్రకటించారు. కార్పొరేషన్‌లో విలీనం అయిన గ్రామాలు శెట్టిపల్లి, శెట్టిపల్లి దళితవాడ, సిఆర్ఎస్ క్వార్టర్స్, ఉప్పరపాళెం, వినాయకసాగర్‌ఉన్నాయి. శెట్టిపల్లి గ్రామ పంచాయతీలో మిగులు గ్రామాలైన మిట్టగాంధీపురం, మిట్టగాంధీపురం దళితవాడ, చెన్నాయిగుంట, మంగళం గ్రామాలు పంచాయతీగా నూతన పంచాయతీని ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు విలీనమైన శెట్టిపల్లిలోని గ్రామాల ఆస్తులు తదితర అంశాలకు చెందిన రికార్డులను నగరపాలక సంస్థ అధికారులకు అందించవలసినదిగా అధికారులను ఆదేశించారు.

మోహిత్‌రెడ్డిని ఆదరించండి..!

ఆత్మీయ సదస్సులో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి - తిరుచానూరు

'మీ కళ్లముందు పెరిగిన బిడ్డ.. మీ చేయి పట్టుకుని నడిచిన బిడ్డ.. తెలిసో తెలియకో ఏదైనా తప్పు చేసి ఉంటే, మీ మనస్సుకు కష్టం కలిగించి ఉంటే పెద్ద మనస్సుతో క్షమించండి.. మీ బిడ్డగా మోహిత్‌రెడ్డిని ఆదరించి.. ఆశీర్వదించండి..' అని చంద్రగిరి ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. 'నా కుటుంబం.. నా ప్రజలు వేరు కాదనే భావన నాలో ఉంది.. నా శక్తివంచన లేకుండా పనిచేశాను. ఇపుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న తనతోపాటు ఉండాలన్న ఒకే ఒక్క మాటకు కట్టుబడి ప్రత్యక్ష రాజకీయాల నుంచి బయటకు వెళుతున్నా..2024లో చంద్రగిరి ఎంఎల్ఎ అభ్యర్థిగా వస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ముందుండి నడిపించి విజేతగా తీసుకురావాలి' అని అన్నారు. తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తన రాజకీయ వారసుని ప్రకటించడంతో పాటు, తాను ప్రత్యక్ష రాజకీయాల నుంచి బయటకు వెళుతున్నానని, రాష్ట్రస్థాయి నాయకునిగా తనకు అవకాశం వచ్చిందని చెప్పారు. రాష్ట్రస్థాయిలో పార్టీ అనుబంధ సంఘాలను బలోపేతం చేయడం, ఎన్నికల నిర్వహణ బాధ్యతలు తీసుకోవాల్సి ఉన్నందున ముఖ్యమంత్రి జగనన్నకు దగ్గరగా వెళ్లాల్సి వచ్చిందన్నారు. జగనన్న సూచన మేరకే మోహిత్‌ను అభ్యర్థిగా ప్రకటించినట్లు ఉద్ఘాటించారు.




మోహిత్‌రెడ్డిని చంద్రగిరి అభ్యర్థిగా ప్రకటిస్తున్న ఎంఎల్ఎ చెవిరెడ్డి

పిల్లల్లారా... రారండి..!

'ప్రజాశక్తి'తో ఎస్వీ జూ క్యూరేటర్ సెల్వం

ఇంటర్వ్యూ



ప్రజాశక్తి-తిరుపతి అర్బన్

వేసవి వచ్చిందంటే చాలు... పిల్లలు జూపార్కుకు వెళ్లడానికి ఇష్టపడతారు.. రోజంతా జంతువులను చూస్తూ, ఎంజాయి చేస్తూ గడిపేస్తారు.. ఎంజాయి చేయడమే కాదు జంతువులను దత్తత తీసుకునే అవకాశాన్ని నిర్వాహకులు కల్పిస్తున్నారు. శ్రీ వేంకటేశ్వర జంతువుల ప్రదర్శన శాల చెర్లోపల్లి నుండి అలిపిరికి వెళ్లే దారిలో ఉంది. అందులో ఈ వేసవి దృష్ట్యా జంతువుల సంరక్షణ, పోషణ, సందర్శకులకు తీసుకుంటున్న ఏర్పాట్లు గురించి 'ప్రజాశక్తి'తో జూ క్యూరేటర్ సెల్వం పంచుకున్న విశేషాలు..

ప్రజాశక్తి : వేసవి దృష్ట్యా జంతువులకు తీసుకుంటున్న జాగ్రత్తలేంటి?

క్యూరేటర్: వేసవి కాలం కావడంతో జంతువులకు గ్రీన్‌మ్యాట్స్, సమ్మర్ షెడ్స్, గ్రీన్ స్ప్రింకర్స్, ఎయిర్‌కూలర్స్, తాగునీరు తదితర వాటిని ఏర్పాటు చేశాం.

ప్రజాశక్తి : సందర్శకులకు ఎలాంటి ఏర్పాట్లు చేశారు?

క్యూరేటర్: సందర్శకులకు వేసవి దృష్ట్యా గదులు 25, షెల్టర్లు 15, రబ్బరు బండలు, తాగునీరు, బ్యాటరీ వాహనాలు, సైకిల్స్, క్లాక్‌రూంలు, సందర్శకుల పార్కు ఏర్పాటు చేశాం.

ప్రజాశక్తి: టికెట్ల రేట్లు ఎలా ఉన్నాయి?

క్యూరేటర్: పిల్లలకు రూ.30 (12 సంగలోపు), పెద్దలకు రూ.70, ఫోర్ వీలర్ రూ.750, బ్యాటరీ వాహనంలో వెళ్లుటకు పెద్దలకు రూ.70, పిల్లలకు రూ.50. గవర్నమెంట్, ఏపీ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో చదివే పిల్లలకు (10 సంవత్సరాలలోపు) ఉచితం.

ప్రజాశక్తి : జూపార్కు అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలేంటి?

క్యూరేటర్: కొండచిలువకు గ్లాస్ ఫ్రేం సెట్, సింహాల సఫారీలో రూ.7 లక్షలతో ఆటోమేటిక్ గేట్లు ఏర్పాటు చేస్తున్నాం.

ప్రజాశక్తి : జూపార్కులో ఏయే జంతువులు కలవు?

క్యూరేటర్: జూలో 87 రకాలు, మొత్తం 1150 జంతువులు ఉన్నాయి.

ప్రజాశక్తి : జంతువులను దత్తత తీసుకునే అవకాశం ఉందా? ఉంటే ఎంత చెల్లించాలి?

క్యూరేటర్: దత్తత తీసుకునే అవకాశం ఉంది. జంతువులను బట్టి వాటికి ఒకరోజుకు రూ.30 నుండి రూ.2400 వరకు ఆహారానికి ఖర్చు చేయాలి.

ప్రజాశక్తి : జూపార్కు విస్తీర్ణం ఎంత? రక్షణ ఎలా?

క్యూరేటర్: విస్తీర్ణం 1254 హెక్టార్లు ఉంది. చుట్టూ వాచ్‌టవర్ క్లాక్‌లు నిర్మించాం. సీసీ కెమెరాలను ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తుంటాం. దీనికి కాపలాగా రాత్రి, పగలు 33 మంది సెక్యూరిటీ గార్డులు రక్షణగా ఉంటారు.

శెట్టిపల్లి భూ సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నగరానికి కూతవేటు దూరంలో సుదీర్ఘకాలంగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న శెట్టిపల్లి గ్రామ రైతుల భూములకు, పేద ప్రజల ఇంటి స్థలాల సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం చొరవ చూపి సత్వరమే పరిష్కరించాలని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి డిమాండ్‌చేశారు. శెట్టిపల్లి గ్రామ రైతుల, ఇంటి స్థలాల కొనుగోలుదారులకు ఎంత భూమి ఏ నిష్పత్తి ప్రకారం కేటాయిస్తున్నారు? 50:50, లేక 60:40 అన్నదానిపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న సమ్యకు ఇప్పటికైనా తెరదించాలని కోరారు.

అతి త్వరలోనే అంతర్జాతీయ విమాన సర్వీసులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులు అతి త్వరలో ప్రారంభం అవుతాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. తిరుపతి విమానాశ్రయానికి 2017లో అంతర్జాతీయ విమానాశ్రయ హోదా లభించింది. అయితే అనేక కారణాల వల్ల అంతర్జాతీయ సర్వీసులు టేకాఫ్ కాలేదు. సిఎం జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో తిరుపతి నుంచి ప్రపంచ నగరాలకు విమానాలను నడపడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఎపి ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎంపి గురుమూర్తి, విమానాశ్రయ అధికారులు కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖలో సంప్రదింపులు జరుపుతున్నారు. తొలుత తిరుపతి విమానాశ్రయం నుంచి కువైట్‌కు సేవలను ప్రారంభించాలని యోచిస్తున్నారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక విమానాలు ప్రారంభించడానికి చాలా సమయం పట్టే అవకాశం ఉన్నందున ఓపెన్ స్కై పాలసీ కింద కువైట్‌కు విమానాలను ప్రారంభించాలని ఎంపీ గురుమూర్తి కేంద్ర పౌర విమానయాన మంత్రిని అభ్యర్థించారు. ఈ విధానంలో 400 సీట్లు కేటాయించాలని కోరగా కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదని అధికారులు తెలిపారు. తిరుపతి నుంచి కువైట్‌కు సర్వీసులు నడపడానికి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సానుకూలంగా స్పందించిందని తిరుపతి ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ రాజ్ కిషోర్ తెలిపారు. ఇండిగో, ఎయిర్‌ఏషియా క్యారియర్‌లతో తాము టచ్‌లో ఉన్నామని చెప్పారు.

విమానాశ్రయంలో కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్‌కు అవసరమైన అన్ని సౌకర్యాలు ఉన్నాయని, విదేశీ ప్రయాణీకుల రాక , నిష్క్రమణకు కన్వేయర్ బెల్ట్‌లు, ఇతర సౌకర్యాలతో పాటు అంతర్జాతీయ సర్వీసులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. సేవలు ప్రారంభించిన తర్వాత ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ అధికారులను నియమించడానికి కేంద్రం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ముఖ్యంగా చిత్తూరు, రాజంపేట, రాయచోటి, నెల్లూరు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గల్ఫ్ దేశాలకు పనుల నిమిత్తం వెళ్లే రాయలసీమ ప్రజలకు తిరుపతి విమానాశ్రయం ఎంతో సౌకర్యంగా ఉంది. ప్రస్తుతం వీరంతా చెన్నై వెళ్లి అక్కడి నుంచి విమానంలో వెళ్లాల్సి వస్తోంది. అంతర్జాతీయ సర్వీసులు



సత్ఫలితాలనిచ్చేలా కేంద్రంతో ఎంపీ గురుమూర్తి సంప్రదింపులు జరుపుతున్నారని, అతి త్వరలో తిరుపతి నుంచి అంతర్జాతీయ సర్వీసులు ప్రారంభమవుతాయని ఏపీఏడీసీఎల్ ఎండీ భరత్ రెడ్డి తెలిపారు.

మహిళా అభ్యున్నతే సీఎం జగన్ ధ్యేయం: ఎంపీ



ప్రజాశక్తి-శాంతిపురం: మహిళా అభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని ఎంపీ ఎన్ రెడ్డప్ప తెలిపారు. ఆదివారం మండల సచివాలయ కేంద్ర ప్రాంగణంలో వెలుగు శాఖ నిర్వహించిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారానికి ఆశపడే నేతలను కాకుండా ఇచ్చిన మాటను తప్పకుండా పాటించే వ్యక్తులను ఆదరించాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తప్పకుండా ప్రతి సంవత్సరం మహిళల ఖాతాలలోకి ఆసరా డబ్బులను జమ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని అన్నారు. ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం దేశవ్యాప్తంగా కరోనా విలయతాండం చేస్తుంటే కుప్పం శాసనసభ్యుడుగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు నారా లోకేష్ కుప్పం ప్రజలను ఎందుకు పరామర్శించలేదని సూటిగా ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ వెలుగు మహిళా సంఘాలకు జగనన్న ఇస్తున్న ఈ ఆసరా పథకంతో మహిళలు ఆర్థిక అభివృద్ధి పొందుతున్నారని అన్నారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు జి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటి వరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎక్కడా మాట తప్పకుండా నిర్ణీత సమయానికి మహిళా మణులకు అందజేస్తున్నారని అన్నారు. జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మహిళా మణులకు రూ.9.17 కోట్లను ప్రతి సంవత్సరం మాట తప్పకుండా అందజేస్తున్న ఏకైక వ్యక్తి సీఎం జగన్ అని తెలిపారు. ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు గత మూడు సంవత్సరాలుగా అభివద్ధి సంక్షేమ పథకాలు అందచేస్తూ వారికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రికి రాబోయే కాలంలో ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొలుత వెలుగు శాఖ, జడ్‌బిఎన్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాళ్లను ఎంపీ ఎన్ రెడ్డప్ప ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్, జడ్పీ ఛైర్మన్ జి శ్రీనివాసులు పరిశీలించారు. అనంతరం మహిళలకు నేతలు ఆసరా మెగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, రాష్ట్ర వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పెద్దన్న, నాగభూషణమ్మ, సుబ్బరాజు, జెఎం కష్ణమూర్తి, నాగమ్మ, చంద్రప్ప, విశాలాక్షి, సుకుమార్, జిల్లా బీసీ అధ్యక్షుడు ఎం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మంచి విద్యాబోధన అందించాలి



ప్రజాశక్తి-రామకుప్పం: మండల శివారులోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం ఉదయం ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్సీ భరత్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని అధ్యాపకులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజన వసతి కల్పిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌కు రూ.10 వేలు తక్షణం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మన్సూర్ ఆలీ, పిడి వెంకటరమణారెడ్డి, పలువురు అధ్యాపకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరీక్షలు రాయండి



ప్రజాశక్తి-పలమనేరు: పదో తరగతి చదివే విద్యార్థులు ఆందోళన పడకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జన వికాస సంస్థ అధ్యక్షురాలు ప్రమీల తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర, బాలికల హాస్టల్లో సందర్శించి విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి టెన్షన్ పెట్టుకోకుండా విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలన్నారు. చదువుకున్న సబ్జెక్టును ప్రశాంతంగా ఆలోచించి రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు.

సరైన వైద్యం అందించలేదు



ప్రజాశక్తి-రామకుప్పం: మండల పరిధిలోని ఉస్సీగాని పల్లి కి చెందిన స్వయం సహాయక సంఘ మహిళలకు గురువారం రామకుప్పంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ 40 మందికి గాయాలైన సంఘటన విదితమే. వారిని చికిత్స నిమిత్తం కుప్పం పీఈఎస్ ఆస్పత్రికి తరలించారు. ఆదివారం టిడిపి జిల్లా పార్లమెంట్ అధ్యక్షురాలు కార్జాల అరుణ, కుప్పం నియోజకవర్గ టిడిపి మహిళలతో కలిసి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గాయపడిన మహిళలకు వైద్యం సక్రమంగా అందించడం లేదని మండిపడ్డారు. ఆసుపత్రిలో ఇబ్బందులు పడుతుంటే కనీసం వాళ్ళ పరిస్థితి ఏమిటని కూడా ఇక్కడున్న వైసిపి నాయకులు వారిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జిఎస్ అనసూయ, శాంతిపురం మండల అధ్యక్షురాలు శ్యామల, రామకుప్పం మండల అధ్యక్షురాలు పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి విరాళం



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని దేవదొడ్డి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయస్వామి గుడి నిర్మాణం దాతలు, గ్రామస్తుల సహాయంతో చేపట్టారు. ఇందులో భాగంగా పలమనేరు వన్నెకుల సంఘం ప్రెసిడెంట్ జి. శ్రీనివాసులు స్వామి, బి.నారాయణ స్వామి (కల్పన ఎలక్ట్రికల్స్), మునెప్ప, రాజా గణేష్, నటరాజ్, లక్ష్మయ్య, వినాయకం, హరి కష్ణ, బాలరాజు, వెంకటాచలం, మురళీకష్ణ, శివలు దేవుని గుడికి సహాయం చేయాలని మానవతా ధర్మంతో వన్నెకుల సంఘం వారు ఆదివారం దేవదొడ్డి గ్రామానికి చేరుకుని గుడి నిర్మాణానికి రూ.25,116 లు, 2 ఫ్యాన్‌లను అందించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ కార్తికేయన్, భువనేశ్వరి, శ్రీనివాసులు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ



ప్రజాశక్తి-శాంతిపురం: మండలంలోని మఠం గ్రామంలో జేపీ వెల్నెస్ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో గ్రామ యువత కోరిక మేర అంబేద్కర్ విగ్రహ స్థాపనకు ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మురళి, ఎంపిటిసి సభ్యుడు, జేపీ వెల్నెస్ ఫౌండేషన్ అధినేత జయప్రకాష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు సిపాయి భరోసా

ప్రజాశక్తి-రేణిగుంట: నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి తాను అందుబాటులో ఉంటానని రష్ ఆసుపత్రి అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు. రేణిగుంట పట్టణానికి చెందిన మోహనరెడ్డి కర్మక్రియలు సందర్భంగా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ సిపాయి భరోసాతో 44 రకాల ఆహార పప్పు దినుసులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో సంపాదనపరుడు మరణించిన కుటుంబాలకు సిపాయి భరోసా పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సదాశివారెడ్డి, రామిరెడ్డి, పీలేరు న్యాయవాది తిరుమలరెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రజలంతా జగన్ వెంటే ఉన్నారు: మంత్రి రోజా



ప్రజాశక్తి-నగరి: రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా చెప్పారు. ఆదివారం నగరిలోని ఏజేఎస్ కళ్యాణమండపంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చంద్రబాబు కుతంత్రాలు ఏవీ ప్రజల వద్ద పనిచేయవని, టీడీపీ ఆరిపోయే దీపమని పేర్కొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేడు రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉందంటే అది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కారణమన్నారు. జగనన్న ప్రభుత్వం ప్రజల అభిమానం, నమ్మకం అన్న పునాదులపై నిర్మించబడిందన్నారు. జగనన్న లాంటి వ్యక్తి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం ప్రజల అదృష్టమన్నారు. ప్రజల మన్ననలను పొందిన ఎన్టీఆర్, వైఎస్సార్ తర్వాత వారికన్నా మరింత ప్రజాభిమానాన్ని పొందిన ఏకైక ప్రజానాయకుడు జగనన్నే అన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి రాజకీయ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసి, ఆతర్వాత దానిని పక్కకు పడేస్తాయని, అయితే జగనన్న మాత్రం తాను విడుదల చేసిన మ్యానిఫెస్టోని ఒక భగవద్గీతగా, ఒక బైబిల్ భావించి 98 శాతం హామీలను నెరవేర్చారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని ప్రజలకు అందించడం అందరినీ ఆశ్చర్యపరిచే అంశమన్నారు. ఇలాంటి మనసున్న సీఎంను మనం మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఎస్ఐకి సన్మానం



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలో నూతనంగా సబ్‌ఇన్‌స్పెక్టర్ బాధ్యతలు స్వీకరించిన ఎస్ లోకేష్‌ను ఆదివారం స్థానిక వైసీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో మండల వైసీపీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు, డిగ్రీ కళాశాల ఛైర్మన్ బండి గోవర్ధన్ రెడ్డి, పుత్తూరు మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మరకాల కుప్పం రామయ్య, మాజీ సర్పంచ్ హనుమంత రెడ్డి తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో యువత భవిత ప్రశ్నార్థకం

మాజీ మంత్రి అమరనాథ రెడ్డి



ప్రజాశక్తి-పలమనేరు: రాష్ట్రంలో యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే రెండున్నర లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని, ప్రతి సంవత్సరం జనవరి 1 న జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన సీఎం జగన్ నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం అందక యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఉపాధి, ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి చెప్పడాన్ని ఆయన గుర్తు చేశారు. సియంఐఇ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రిల్ నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత శాతం, డిసెంబర్ 2022 నాటికి 7.7 శాతానికి పెరిగిందన్నారు. టీడీపీ 5 ఏళ్ల పాలనలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని నాటి మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అసెంబ్లీలో చెప్పారని, కానీ నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. కమీషన్ల కక్కుర్తితో మూడున్న రేళ్లలో 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుడితే జగన్ రెడ్డి అమరావతిని సైతం నిర్వీర్యం చేశారన్నారు. టీడీపీ హయాంలో 2 సార్లు డీఎస్సీ నిర్వహించి 18 వేల ఉద్యోగాలిచ్చామని, కానీ ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహిస్తామన్న జగన్ రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేదన్నారు. ఐటి అభివద్ధితో 34 వేల ఉద్యోగాలు, స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా 64,000 ఉద్యోగాలిచ్చామని జగన్ రెడ్డి ఐటి కంపెనీలు తరిమేసి, అక్రమ కేసులతో స్కిల్ డెవలప్మెంట్ ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. వీటన్నింటికీ కారణం సీఎం జగన్ అసమర్థ పాలనేనని జగన్ ఇకనైనా యువతను మోసం చేయటం మాని వెంటనే ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి, ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఘనంగా మట్టల పండగ



కార్వేటి నగరం

బేతేలే షారోన్ చర్చిలో పాస్టర్ ఆశీర్వాధం ఆధ్వర్యంలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని పలు చర్చిలలో మట్టల పండుగను క్రిస్టియన్ సోదరులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం తూగుండ్రం దళితవాడ, ఆంబోధరపల్లె, దళితవాడ, గంగాధర నెల్లూరు దళితవాడతో పాటు పలుచోట్ల పలువురు పిల్లలు, యువకులు, మహిళలు, పెద్దలు పూలతో అలంకరించిన మట్టలను చేతబట్టి ఆదివారం దళితవాడల్లో ఊరేగింపుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాస్టర్‌లు, సభా మనేగర్లు, కొవిల్ పిల్లైలు పాల్గొన్నారు.

కార్వేటినగరం: మండలంలోని క్రిస్టియన్ సోదరులు మట్టల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కాలనీలోని

మహిళలు ఆర్థికంగా ఎదగడమే ముఖ్యమంత్రి లక్ష్యం



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మహిళలు ఆర్థికంగా ఎదగడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు. ఆదివారం మండలంలో వైఎస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వెంకటే గౌడ మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జగనన్న తోడు తదితర పథకాలు ప్రవేశ పెట్టి ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారన్నారు. మండలంలోని 1056 సంఘాలకు రూ.9.63 కోట్ల చెక్కును, ఎస్సీ, ఎస్టీ గ్రూపుల స్పెషల్ లోన్ సంబంధించి ఎస్సీ గ్రూపులకు రూ.45,750 ల చెక్కును మహిళలకు ఆయన అందజేశారు. అలాగే మండలంలో చేసిన అభివద్ధి పనులపై మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు, డిసిసి బ్యాంక్ ఛైర్మన్ రెడ్డమ్మ కష్ణమూర్తి, ఎంపీపీ ఎం రెడ్డప్ప, సచివాలయ కన్వీనర్ కార్తీక్, ఎపిఎం, సీసీలు, సంఘమిత్రాలు, మహిళలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి ఏర్పాట్లు పూర్తి



ప్రజాశక్తి-రామకుప్పం: మండల కేంద్రంలోని శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఆవరణలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్, కుప్పం పీ ఈఎస్ ఆసుపత్రి వారి సహకారంతో సోమవారం నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి ఆదివారం తెలిపారు. వైద్య శిబిరానికి వివిధ సమస్యలతో వచ్చే రోగులకు ఎటువంటి అసౌక్యరాలు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామాల నుంచి శిబిరానికి వచ్చే రోగులకు రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, సీతాపతి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ప్రజాశక్తి- రేణిగుంట: మల్లవరం ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న పేదింటి మహిళ భారతికి ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్‌ను ఆదివారం ఉచితంగా అందించారు. ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య సలహాదారు పేరం రాధిక కిరణ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఇంట్లో ఒక్కరే పనిచేస్తే జరిగే రోజులు కావని.. ఇద్దరూ కలిసి పనిచేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలన్నారు. పేదలు కుట్టు మిషన్లు కావాలంటే సంస్థ అధ్యక్షులు డాక్టర్ మర్థాల రవి బాబుకు తెలియజేస్తే మా సంస్థ ద్వారా గాని.. వేరే స్పాన్సర్లతో గాని సహాయం చేస్తామని తెలిపారు. అనంతరం ఆకాంక్ష సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్థాల రవిబాబు మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఇలాంటి చిన్న కుట్టుమిషన్లు, అల్లికలు, చేతివత్తులతో ఆర్థికంగా పరుపుష్టి సాధించవచ్చని తెలిపారు.

విద్యా సామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి-రేణిగుంట: విప్పమానుపట్టడ పంచాయతీలో వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సర్పంచ్ లక్ష్మీపతిరెడ్డి పరీక్షా సామాగ్రి అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకందని నిత్యావసరాల ధరలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: నిత్యావసరాల ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్న జగన్ ప్రభుత్వానికి ప్రజలందరూ కలిసి బుద్ధి చెప్పాలని నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ అన్నారు. ఆదివారం గేటుపుత్తూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయనతోపాటు డీజీ ధనపాల్, పట్టణ కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్ కలసి వైసీపీ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఇంటింటికీ వెళ్లి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్లు కరుణాకరన్, యుగంధర్, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు డీఎస్ గణేష్ , మాధవనాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేలు, మాజీ కౌన్సిలర్ గోపి ఆచారి, రఫీ, జి.బాబు, నబీ, వెంకటేష్, ఎంఎస్ బాలాజీ, సోము, ప్రకాష్, అన్నామలై, చీర్ల మోహన్, కుమారవేల్, మోహన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ద్విచక్ర వాహనం, ఆటో ఢీకొని ఆరుగురికి గాయాలైన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు.. బోడ బండ్ల గ్రామం వెళ్లి స్వగ్రామం కాటప్ప గారి పల్లికి వెళ్తుండగా స్కూటర్, ఆటో ఢీ కొని ద్విచక్ర వాహనదారుడు, ఆటోలోని ప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయపడిన వారు సునీ ల్, దొరస్వామి, చంగల్ రాయులు, ప్రభాకర్, వెంకటేష్, ధనుష్ లు. వీరిని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి ప్రథమ చికిత్స తరలించారు. అనంతరం మెరుగైన చికిత్సకు చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సర్పంచ్ తండ్రి భౌతికకాయానికి ఎంపీ, ఎమ్మెల్సీ నివాళి



ప్రజాశక్తి-రామకుప్పం: రామకుప్పం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మురళీకష్ణ తండ్రి విశ్వనాథ్ శెట్టి(65) ఆదివారం అనారోగ్యంతో మతి చెందాడు. విషయం తెలుసుకున్న చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్సీ భరత్ ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళలు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రహ్మణ్యం, వైసిపి మండలాధ్యక్షుడు బాబు రెడ్డి, సీనియర్ నేతలు విజయ్ కుమార్ రెడ్డి, ఆరేళ్ల జయప్ప తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE : NAGARI
I.A. NO. 326 / 2021, O.S. NO. 116 / 2021
BETWEEN: N. Jayapal Reddy
N. Shanthi ....Plaintiffs
And:
N.Venu Raju@Venkataswamy Raju ......Defendant
NOTICES TO DEFENDANT
To
N. Venu Raju@Venkataswamy Raju, S/o N. Desingu Raju, Earlier residing at Door No.2/70, B.C.Colony, Nindra Village & Post, Nindra Mandal, Chittoor Dt., A.P.
There after said to be residing at Koddipalli Subbarayappa Street, K.K.Palyam Village, Punganoor Mandal, Chittoor District, PIN : 517247, A.P.
Sir/Madam,
Please take Notice in I.A.No. 326 / 2021, in O.S.No. 116/2021that the Pliantiff filed the above Suit against you. hence this case is posted for your appear on 28-04-2023 at10.30A.M If you have got any objections you may appear on 28-04-2023 at 10.30A.M either in person or through your conusel and file your objections. In the event of your failure, the matter will be decided exparte.
P. DILIPREDDY., M.A, LL.B,
M. JAYACHANDRA RAJU, B.Tech, LL.B.,
ADVOCATES FOR PLAINTIFFS, PUTTUR.

IN THE COURT OF THE IX ADDL. DISTRICT JUDGE, CHITTOOR
I.A.No. 60 of 2022
O.S.No. 3 of 2020
Between:
S.Ravindra Babu and others ...Petitioners
And
Murugesan and others ....Respondents
NOTICE TO RESPONDENTS NO.3,5,9,13 and 20
To
R-3)Jagadeesh, aged about 20 years, S/o Late Munaswamy,
R-5)Smt B.Kalabhashini,aged about 40 years, D/o Jeevarathnam,
R-9)Gnana Prakash, aged about 52 years, S/o late Jayamani,
R-13)Sathyanadhan,aged about 56 years, S/o Late Paul Raj,
R-20)Lazar,aged about 56 years, Late Chittirai,
All are residing at Door No.20-559,Raja Street, Janakarapalli,Chittoor,Chittoor District.
Sir, Please take notice that above case stands posted for your appearance on **20-04-2023 at 10-30 A.M** before the above court. If your failed to appear either in person or through your counsel on that date the matter will be decided in your absence on merits/
Sd/-K.BALACHANDRA
Advocate for the Petitioner

IN THE COURT OF THE IX ADDL. DISTRICT JUDGE, CHITTOOR
O.S.No. 84 of 2017
Between:
C.Roopa ...Plaintiff
And
M.Subramanyam Naidu and others ....Defendants
SUMMONS TO 11th DEFENDANT
To
(D-11)
Rekha,
D/o Late Ramamurthy Naidu, Nallappanaidu Kandriga Village, Chennamagudipalli Post, Chittoor Mandal,Chittoor District
Madam,
Please take summons that above suit filed by the Plaintiff C.Roopa for partition and seperate possesion of her legitmate share in the suit shedule properties and for recovery of mesne profits etc., stands posted to **10-04-2023** for your apperance.Therefore Please be present either by person or through your advocate before the above court by 1**0-30 A.M on 10-04-2023** and file your written statement if any in the above IA without fail, otherwise the above matter wil be decided ex-parte.
Sd/U.SESHADRI NAIDU
Advocate for Plaintiff
Place : Chittoor, Date : 01-04-2023

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: PUTTUR
I.P.No. 11 of 2022
P.Mohanamma ..Petitioner
V/s
1.K.Vijaya @ K.Vijayamma and 2 others ...Respondent
NOTICE TO RESPONDENT NO.1
K.Vijaya @ K.Vijayamma, W/o.K.Ramaiah, residing at D.No.1-56, Rajulaveedhi street, R.K.V.B.Peta Village, Karvetinagarm Mandal, Chittoor District.
NOTICE hereby given under Section 19(2) of the Insolvency Act, 1955 that the petitioner has applied to this Court praying to adjudge him as insolvent and the said petition stands posted to **11.04.2023**, either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.
M.RAVI KUMAR
Advocate, Tirupati.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE : NAGARI
I.A. NO. 363 / 2021, O.S. NO. 129 / 2021
BETWEEN:
P. Govindaswamy ....Plaintiff
And:
N. Sangeetha ......Defendant
NOTICES TO DEFENDANT
To
N.Sangeetha, W/o Nellore Venu Raju, Earlier residing at Door No.2/70, B.C.Colony, Nindra Village & Post, Nindra Mandal, Chittoor District., A.P.
There after said to be residing at Koddipalli Subbarayappa Street, K.K.Palyam Village, Punganoor Mandal, Chittoor District, PIN : 517247, A.P.
Sir/Madam,
Please take Notice in I.A.No. 363 / 2021, in O.S.No. 129/2021that the Pliantiff filed the above Suit against you. hence this case is posted for your appear on 28-04-2023 at10.30A.M If you have got any objections you may appear on 28-04-2023 at 10.30A.M either in person or through your conusel and file your objections. In the event of your failure, the matter will be decided exparte.
P. DILIPREDDY., M.A, LL.B.,
M. JAYACHANDRA RAJU, B.Tech, LL.B.,
ADVOCATES FOR PLAINTIFFS, PUTTUR.

IN THE COURT OF THE IX ADDL. DISTRICT JUDGE, CHITTOOR
I.A.No. 182 of 2017
O.S.No. 84 of 2017
Between:
C.Roopa ...Petitioner/Plaintiff
And
M.Subramanyam Naidu and others ....Respondents/Defendants
NOTICE TO 11th RESPONDENT
To
(R-11)
Rekha,
D/o Late Ramamurthy Naidu, Nallappanaidu Kandriga Village, Chennamagudipalli Post, Chittoor Mandal,Chittoor District
Madam,
Please take notice that above IA filed by the Petitioner/Plaintiff C.Roopa for temprorary Injuction stands posted to **10-04-2023** for your apperance.Therefore Please be present either by person or through your advocate before the above court by 1**0-30 A.M on 10-04-2023** and file your counter if any in the above IA without fail, otherwise the above matter wil be decided ex-parte.
Sd/U.SESHADRI NAIDU
Advocate for Petitioner
Place : Chittoor, Date : 01-04-2023

IN THE COURT OF THE JUDGE, AT :: TIRUVOTTIYUR, CHENNAI
O.S. No. 221 of 2022
Between:
M/s. Ravi Timber Agency, Rep by his partner Mr. Suresh Kumar .... Plaintiff
Vs
1) M/s. Om Vinayaka Enterprises., Rep by its Proprietor Adhi Lakshmi Jayashankar
2)Adhi Lakshmi Jayashankar, Proprietor of M/s. Om Vinayaka Enterprises .... Defendants
Last known Address of the Defendants
The 1st Defendant is M/s. Om Vinayaka Enterprises, rep by its Proprietor Adhi Lakshmi Jayashankar, having their office at No.28-1286, RTC Depot Road, Balaji Colony, Chithoor, Andhra Pradesh - 517 001.
The 2nd Defendant is Adhi Lakshmi Jayashankar, Proprietor of M/s. Om Vinayaka Enterprises, having their office at No. 28-1286, RTC Depot Road, Balaji Colony, Chithoor, Andhra Pradesh - 517 001.
తిరువొత్తియూర్‌లోని గౌరవనీయ సబార్డినేట్ కోర్టు న్యాయమూర్తి సంతోషించారని దయచేసి గమనించండి డబ్బు రికవరీ కోసం దాఖలు చేసిన పై పిటిషన్‌లో 09.03.2023న పేపర్ పబ్లికేషన్‌ను ఆదేశించాలని. దయచేసి గౌరవనీయమైన కోర్టుకు వ్యక్తిగతంగా లేదా మీ ప్లీడర్ ద్వారా హాజరుకాండి 11.04.2023 ఉ.10.30 గంIIలకు మీ రక్షణ విఫలమైతే, మీరు లేనప్పుడు విషయం నిర్ణయించబడుతుంది.
//BY THE ORDER OF THE COURT//
Sd/-
T. BENNY EBENEZER
Advocate
Counsel for the Plaintiff
Office : No. H-52, 2nd Floor, Smile Towers, Central Avenue, Chennai-600 080. Cell : 9042992859, 7200303420